# ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశమును చర్చించుటకుగాను **ది.22-03-2025 శనివారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 13-03-2025.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/424- విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు 2024-25వ సంవత్సరమునకు సంబంధించిన రెవెన్యూ ఆదాయములు, ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క సవరించిన బడ్జెట్ అంచనాలు 2025-26 సంవత్సరమునకు సంబంధించిన రెవెన్యూ ఆదాయములు, రెవెన్యూ ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క బడ్జెట్ అంచనాలు తయారు చేయబడి కౌన్సిల్ వారి ఆమోదం కొరకు సమర్పించడమైనది.

కావున 2024-25 సంవత్సరమునకు సంబంధించిన సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2025-26వ సంవత్సరమునకు సంబంధించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచిన ముసాయిదా ప్రియాంబుల్ ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(B19-113515/2024)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
డిప్యూటీ మేయరు గారులకు.
గౌరవ మేయరు గారికి,

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**<u>ది.22-03-2025 శనివారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన</u>**
**<u>విజయవాడ నగరపాలక సంస్థ సర్వ సభ్య ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు</u>**
**<u>తీర్మానము</u>**

**<u>ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానము నెం.424</u>**

**ది.11-03-2025వ తేదీన విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ ప్రత్యేక (బడ్జెట్) సమావేశములో ఆమోదించిన 190వ తీర్మానము ననుసరించి సాధారణ నిధులు 2024-2025వ సంవత్సరమునకు సంబంధించి రెవెన్యూ ఆదాయములు, ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2025-2026వ సంవత్సరమునకు సంబంధించిన రెవెన్యూ ఆదాయములు, రెవెన్యూ ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క బడ్జెట్ అంచనాలు తయారు చేయబడిన డ్రాఫ్ట్ బడ్జెట్ పుస్తకములోని మొత్తము పేజీలలో గల అంశములన్నియూ యధాతధముగా ఆమోదించటమైనది.**

**<u>సవరణ తీర్మానములు:</u>**

**<u>I. పై అంశము నందు శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23 వ వార్డు మెంబర్ & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానములను ప్రవేశపెట్టగా, శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబర్; శ్రీమతి చెన్నుపాటి ఉషా రాణి, 8వ వార్డు మెంబర్; శ్రీ పొట్లూరి శివసాయి ప్రసాద్, 12వ వార్డు మెంబర్; శ్రీమతి దేవినేని అపర్ణ, 10వ వార్డు మెంబర్; శ్రీమతి వీరమాచనేని లలిత, 28వ వార్డు మెంబర్; శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబర్; శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబర్; శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబర్; శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబర్ మరియు శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, 52వ వార్డు మెంబర్ గార్లు బలపరచినారు:</u>**

1) మందుల కొనుగోలు నిమిత్తం 2024-25 సం.ము లో రూ.30.00 లక్షలు అంచనాలు వేసి కేవలం రూ.10 లక్షలు ఖర్చు పెట్టారు. ఈ ఆర్థిక సం.ము లో 2025-26 సం.మునకు కేవలం రూ.27 లక్షలు మాత్రమే బడ్జెట్ లో కేటాయించారు. చాలా తక్కువ కేటాయించారు. ప్రసూతి కేంద్రాలు, PHC లు మురికివాడలలో 109 వున్నాయి. సుమారు 3 లక్షల మంది వున్నారు. కావున, ఈ 27 లక్షలను 1 కోటి 50 లక్షలకు పెంచి ప్రజలకి మంచి మందులు సప్లై చేయాలని కోరుతున్నాం. అలాగే ఆసుపత్రుల నిర్వహణకు కేవలం 2 లక్షలు మాత్రమే బడ్జెట్ నందు చూపించి, 1 లక్ష మాత్రమే కేటాయించినారు. ఈ సం.ము 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేవలం 2 లక్షలు మాత్రమే కేటాయించినారు. దీనిని రూ.50 లక్షలకు పెంచవలసినదిగా సవరణ చేయవలసినదిగా కోరుతున్నాము.

2) కొండ ప్రాంతాల అభివృద్ధి కోసం 2024-25 బడ్జెట్ లో రూ.5 కోట్లు చూపించి, రూ.50 లక్షలు మాత్రమే ఖర్చు చేసినారు. ఈ సంవత్సరము 2025-26 బడ్జెట్ లో రూ.2 కోట్లు మాత్రమే అంచనాలు పెట్టినారు. కానీ ఈ బడ్జెట్ ను సవరించి 10 కోట్ల రూపాయలు బడ్జెట్ లో పెట్టాలి అని సవరణ తీర్మానము ప్రవేశపెట్టుచున్నాము. కొండ ప్రాంతాలు సుమారు 20 డివిజన్ లలో వున్నాయి. కావున, ఈ బడ్జెట్ ను సవరించవలసినదిగా రూ.10 కోట్లకు పెంచవలసినదిగా కోరుతున్నాము.

**పై సవరణ తీర్మానములు ఆమోదించబడలేదు.**

**<u>II. పై ప్రతిపాదిత తీర్మానమునకు శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ & CPI (M) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింద పేర్కొన్న డిసెంట్ నోటులను రికార్డు చేయవలసినదిగా కోరియున్నారు :</u>**

1) విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా నగర ప్రజల ఆస్తులకు ఆస్తి పన్ను ను ఆస్తి విలువ ఆధారంగా ప్రతి సంవత్సరము 0.13% నివాస భవనములకు మరియు నివసేతర భవనములకు 0.30% ఆస్తి పన్ను పెంపుదల చేసి వసూలు చేయబడుచున్న విధానమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రద్దు చేయుటకు ఎన్నికల ప్రణాళిక నందు రాష్ట్ర ప్రజలకి హామీ యిచ్చివున్నారు.

   తదనుగుణంగా విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశము తీర్మానము నెంబరు: 97/97, తేది: 10.07.2024న ఏకగ్రీవ తీర్మానమును ఆమోదిస్తూ ఆస్తి విలువ ఆధారంగా ఆస్తి పన్ను వసూలు చేయు విధానమును ఉపసంహరిస్తూ తీర్మానము చేయబడినది.

   కావున, సదరు పై తెల్పిన కౌన్సిల్ తీర్మానమును త్వరితగతిన అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.

2) కేంద్ర ప్రభుత్వం స్టార్మ్ (Storm) వాటర్ డ్రైనేజి పథకమునకు రూ.461 కోట్లు నిధులు మంజూరు చేసినది. అప్పటి అంచనా ప్రణాళిక ప్రకారం మొత్తం 441.19 కి.మీటర్లు డ్రైన్లు నిర్మించవలసివున్నది. యిప్పటికి కేవలం 253.19 కి. మీటర్లు డ్రైన్లు మాత్రమే రూ.172 కోట్ల నిధులు ఖర్చు చేసి నిర్మించడమైనది. మిగిలిన 191 కి.మీటర్లు డ్రైన్లు రూ.289 కోట్ల నిధులతో పూర్తి చేయవలసి వున్నది. కానీ, గత రాష్ట్ర ప్రభుత్వం రూ.289 కోట్ల మిగుల నిధులు సకాలంలో విడుదల చేయకపోవడం వలన స్టార్మ్ (Storm) వాటర్ డ్రైనేజి పథకం కేంద్ర ప్రభుత్వం శాంక్షన్ చేసిన ప్రణాళిక అనుగుణంగా పూర్తి చేయబడలేదు.

   కానీ 2025-2026 బడ్జెట్ క్యాపిటల్ ఆదాయములు క్యాపిటల్ ఖర్చులు అంచనా పద్దుల వద్ద స్టార్మ్ (Storm) వాటర్ డ్రైనేజీ పథకం ను చూపబడలేదు.

   కావున, 2025-2026 బడ్జెట్ అంచనాల యందు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పథకంను మంజూరు చేసిన ప్రణాళిక అనుగుణంగా పూర్తి స్థాయిలో అమలు జరుపుటకు రూ.289 కోట్ల నిధులను క్యాపిటల్ ఆదాయాలు+క్యాపిటల్ ఖర్చులందు అంచనా పద్దులుగా చూపి నిర్మాణం పూర్తి చేయుటకు తీర్మానిస్తూ ఈ బడ్జెట్ తీర్మానం నందు డిసెంట్ నోటును రికార్డు చేయవలసినదిగా కోరినారు.

3) రెవెన్యూ ఖర్చులు 2025-2026 బడ్జెట్ అంచనా పద్దులు ఈ క్రింది విధంగా సవరించవలసినదిగా తీర్మానించడమైనది.

| పేజి నెంబరు | అంచనా పద్దులు అంశాలు | 2025-2026 బడ్జెట్ అంచనాలు రూ. | తగ్గిస్తూ సవరించ వలసిన అంచనాలు రూ. | తగ్గించిన తరువాత అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 15 | ప్రకటనలు ప్రచార ఖర్చులు | 5,00,00,000 | 2,00,00,000 | 3,00,00,000 |
| 12 | యితర ఇంజనీరింగ్ పనులు | 11,00,00,000 | 1,00,00,000 | 10,00,00,000 |
| 12 | కన్సల్టెంట్ రెమ్యూనరేషన్ చెల్లింపులు | 3,41,90,000 | 1,00,00,000 | 2,41,90,000 |
| **రెవిన్యూ ఖర్చులను తగ్గించవలసిన అంచనాల మొత్తం :** | | | **4,00,00,000** | |

| పేజి నెంబరు | అంచనా పద్దులు / అంశాలు | 2025-2026 బడ్జెట్ అంచనాలు రూ. | పెంచుతూ సవరించ వలసిన అంచనాలు రూ. | సవరిస్తూ పెంచిన తరువాత అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 20 | కొండ ప్రాంతాలలో సౌకర్యాలు | 9,00,00,000 | 1,00,00,000 | 10,00,00,000 |
| 21 | బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్స్ సబ్-వేలు నిర్వహణ. | 2,50,00,000 | 1,00,00,000 | 3,50,00,000 |
| 20 | తారు రోడ్ల నిర్వహణ | 9,00,00,000 | 1,00,00,000 | 10,00,00,000 |
| 21 | బరియల్ గ్రౌండ్స్ నిర్వహణ | 60,00,000 | 25,00,000 | 85,00,000 |
| 23 | శాని షన్ పనిముట్లు | 80,00,000 | 40,00,000 | 1,20,00,000 |
| 23 | మందుల కొనుగోలు | 15,00,000 | 10,00,000 | 25,00,000 |
| 23 | ట్రై సైకిల్స్, పుష్ కార్ట్స్ నిర్వహణ | 30,00,000 | 20,00,000 | 50,00,000 |
| 24 | ఆసుపత్రుల నిర్వహణ | 2,00,000 | 5,00,000 | 7,00,000 |
| **రెవిన్యూ ఖర్చులు పెంచవలసిన అంచనాల మొత్తం:** | | | **4,00,00,000** | |

పైన పేర్కొన్న రెవిన్యూ ఖర్చులు అంచనాలు సవరించవలసినదిగా కోరియున్నారు.

4) క్యాపిటల్ ఖర్చులు 2025-2026 అంచనా పద్దులు ఈ క్రింది విధంగా సవరించవలసినదిగా కోరడమైనది :

| పేజి నెంబరు | బడ్జెట్ అంచనాలు / పద్దులు అంశాలు | 2025-2026 బడ్జెట్ అంచనాలు రూ. | సవరిస్తూ తగ్గించవలసిన అంచనాలు రూ. | తగ్గించిన తరువాత అంచనా విలువ మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 37 | ఇతర పనులు | 10,75,00,000 | 2,75,00,000 | 8,00,00,000 |
| **క్యాపిటల్ ఖర్చులు తగ్గించవలసిన అంచనాల మొత్తం:** | | | **2,75,00,000** | |

| పేజి నెంబరు | బడ్జెట్ అంచనాలు / పద్దులు అంశాలు | 2025-2026 బడ్జెట్ అంచనాలు రూ. | సవరిస్తూ పెంచవలసిన అంచనాలు రూ. | సవరిస్తూ పెంచిన తరువాత అంచనా విలువలు మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 37 | కొండ ప్రాంతాల అభివృద్ధి | 2,00,00,000 | 2,00,00,000 | 4,00,00,000 |
| 37 | ఆసుపత్రుల ఎక్విప్మెంట్స్ | 5,00,000 | 5,00,000 | 10,00,000 |
| 40 | మహిళా వికాస కేంద్రాలు | 20,00,000 | 20,00,000 | 40,00,000 |
| 40 | దోబి ఘాట్స్ నిర్మాణం మరియు మరుగు దొడ్ల నిర్మాణము. | 50,00,000 | 25,00,000 | 75,00,000 |
| 43 | ఆటల సామగ్రి జిమ్ పరికరాలు కొనుగోలు | 5,00,000 | 10,00,000 | 15,00,000 |
| 41 | ఎస్.టి.పి. ల పునర్నిర్మాణము మరియు అభివృద్ధి కొరకు | 0 | 15,00,000 | 15,00,000 |
| **క్యాపిటల్ ఖర్చులు పెంచవలసిన అంచనాలు మొత్తం:** | | | **2,75,00,000** | |

పైన పేర్కొన్న రెవిన్యూ ఖర్చులు, క్యాపిటల్ ఖర్చులు 2025-26 బడ్జెట్ అంచనాలు సవరించవలసినదిగా కోరడమైనది.

పైన పేర్కొన్న డిసెంట్ నోట్ ను బడ్జెట్ తీర్మానము నందు రికార్డు చేయవలసినదిగా కోరడమైనది.

**రికార్డు చేయటమైనది.**

గౌరవ మేయరు గారి ప్రకటనతో మధ్యాహ్నం గం.1-40 ని.లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయర్ మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.